క్లుప్తంగా

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్లారెడ్డి: వీధి వ్యాపారులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వీధి వ్యాపారులు, కమిషనర్ జగ్జీవన్, బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లిస్తే రూ. 50 వేల వరకు రుణం పొందవచ్చాని పేర్కొన్నారు.

మహిళలు వ్యాపారంలో రాణించాలి



ఎల్లారెడ్డిరూరల్: మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని ఎంపీపీ మాధవి సూచించారు. బుధవారం ఆమె మండలంలోని కళ్యాణి గ్రామంలో రూ.3.20 లక్షలతో డ్వాక్రా సంఘ సభ్యురాలు సుమలత ఏర్పాటు చేసిన చేపల పెంపకం యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం హాజీపూర్ తండాలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎంలు రమేష్‌బాబు, రవీందర్‌రావు, ఏపీఎం ప్రసన్నరాణి, జెడ్పీటీసీ ఉషాగౌడ్, సర్పంచ్ రఘువీర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా కిట్ల పంపిణీ



పిట్లం: మండలంలోని చిన్నకొడప్‌గల్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం హైదరాబాద్‌కు చెందిన పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి సహకారంతో హెచ్‌ఎం సీతయ్య,ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి,బీఆర్ఎస్ నాయకులతో కలిసి విద్యార్థులకు వాలీబాల్,నెట్ పంపిణీ చేశారు.
నిజాంసాగర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు బుక్కులు..



దోమకొండ: కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం దోమకొండలో పేద విద్యార్థులకు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సేనాపతి నోటు బుక్కులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగ్ర మధుసూదన్‌రావ్ ఆర్థిక సహకారం అందించారని తెలిపారు.కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాచర్ల రవీందర్, కుమ్మరి గంగాధర్ పాల్గొన్నారు.
నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు అధ్యాపకులు చంద్రశేఖర్, సౌమ్య, దేవీసింగ్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం



లింగంపేట: తెలంగాణలో సుస్థిర పాలన కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఒడ్డెపల్లి శుభాష్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన మండలంలోని ఎక్కపల్లి తండా, ఎక్కపల్లి, సజ్జన్‌పల్లి గ్రామాల్లో హాత్ సేహాత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆయన గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అన్ని వర్గాల వారు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి



లింగంపేట: సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని ఏఎస్సై ప్రకాష్‌నాయక్ ప్రజలకు సూచించారు. బుధవారం సిబ్బందితో కలిసి ఆయన లింగంపేటలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్లు అడిగితే ఇవ్వద్దన్నారు.

పాఠశాలల్లో కనిపించని 'జలమణి'

- తాగునీటి కోసం విద్యార్థుల ఇబ్బందులు
- తప్పని పరిస్థితుల్లో ఇంటి నుంచే నీటిని బాటిళ్లలో తెచ్చుకుంటున్న వైనం
- రోజంతా ఒక బాటిల్ నీరు సరిపోక నానా అవస్థలు



ఇంటి నుంచి నీళ్ల బాటిల్‌ను తెచ్చుకున్న మద్నూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

మద్నూర్: 'జలమణి' పథకం కింద పాఠశాలల్లో తాగునీరు అందించాలనే ఉద్దేశంతో జాతీయ గ్రామీణాభివృద్ధి, నీటి ప్రాజెక్టు (ఎన్ఆర్‌డీడబ్ల్యూపీ) కింద ప్రభుత్వం నిధులు విడుదల చేసినా అధికారులు ఎక్కడా అందుబాటులోకి తీసుకరాలేదు. పాఠశాలల్లో జలమణి పథకం కింద ఏర్పాటు చేసే ఆర్వో ప్లాంటు తదితర వాటి కోసం అంచనా వ్యయంలో 50 శాతం నిధులను గ్రాంట్ రూపంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ నిధులతో కొన్ని పాఠశాలల్లో సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో తాగేందుకు నీళ్లు కూడా కరువయ్యాయి. విద్యార్థులు తప్పని పరిస్థితుల్లో ఇంటి నుంచి బాటిళ్లలో తెచ్చుకుంటున్నారు. బాటిల్‌లో తెచ్చుకున్న నీరు రోజంతా సరిపోక పోవడంతో విద్యార్థులు చేసేది ఏమీలేక పాఠశాలకు సమీపంలో ఉన్న ఇళ్లు, చేతి పంపుల వద్దకు వెళ్లి నీళ్లు తీసుకొచ్చుకునే పరిస్థితి దాపురించింది. మండలంలోని మారెపల్లి, మల్లాపూర్, అవాల్‌గావ్, దోతి, చిన్న శక్కర్గా, పెద్ద టాక్లీ, సోమూర్, మద్నూర్ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేసిన ప్రభుత్వం నీటి వసతి కూడా సమకూర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మద్నూర్, డోంగ్లీ మండలాల్లో మొత్తం తొమ్మిది ఉన్నత పాఠశాలలు, 34 ప్రాథమిక పాఠశాలలు, 13 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మొత్తం 5,820 మంది విద్యార్థులు చదుతున్నారు. పాఠశాలలో తాగునీటి వసతి లేకపోవడం వలన విద్యార్థులు తంటాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

శుద్ధ జలం ఏదీ?



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు శుద్ధ జలం సరఫరాలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చూపు తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలమణి పథకం కింద మంజూరు చేసిన పరికరాలు ఎక్కడున్నాయో తెలియడం లేదు.
–శ్రీకాంత్, విద్యార్థి తండ్రి, పెద్ద ఎక్లార

తాగునీటికి ఇబ్బంది



పాఠశాలలో తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నీళ్లు సరిపోకపోతే పాఠశాల సమీపంలోని బోర్ల దగ్గరకు వెళ్లి తెచ్చుకుంటున్నాం.
–ప్రశాంత్, విద్యార్థి, మద్నూర్

ఇంటి నుంచే తీసుకెళ్తున్నా



పాఠశాలల్లో నీటి వసతి లేకపోవడంతో రోజూ ఇంటి నుంచే బాటిల్‌లో తీసుకెళ్తున్నా. బాటిల్ బ్యాగులో ఉంచినప్పుడు ఒక్కోసారి నీరు లీకై పుస్తకాలు తడిచిపోతున్నాయి.
–శివరాం, విద్యార్థి, మద్నూర్

సమస్య పరిష్కరిస్తాం

కొన్ని పాఠశాలల్లో తాగునీటికి ఇబ్బందులున్నట్లు మా దృష్టికి వచ్చింది. సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే హెచ్‌ఎంలకు సూచించాం. సమస్య ను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.
–రాములు నాయక్, ఎంఈవో, మద్నూర్

ఇంటికో ఉద్యోగం ఏదీ?



మాట్లాడుతున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ, చిత్రంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్

కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి కుటుంబానికి అన్యాయమే జరిగిందని, అయితే ఆయన కుటుంబానికి మాత్రం ప్రయోజనం చేకూరిందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. బుధవారం స్థానిక 25 వార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం అని చెప్పి, ఉన్న ఉద్యోగులకే సమయానికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. అనంతరం ఆయన సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి కాసుల బాలరాజ్, పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, కౌన్సిలర్ శివ కృష్ణమూర్తి, గోనె శ్రీను, ఐరేని సందీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాప్‌ను ప్రదర్శించిన విద్యార్థులు



హైదరాబాద్ టి-హబ్ భవనం వద్ద భిక్కనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

భిక్కనూరు: హైదరాబాద్ గచ్చిబౌలిలోని టీ-హబ్‌లో బుధవారం జరిగిన స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కార్యక్రమంలో భిక్కనూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని వారు రూపొందించిన హెల్త్ సర్వీసెస్ ఈ-యాప్ గురించి బుధవారం ప్రదర్శించారు. విద్యార్థులను హెచ్‌ఎం శ్రీనాథ్, సైన్స్ టీచర్లు బాలగంగాధర్, సరిత అభినందించారు.

అధిక ధరలపై నిరసన



కామారెడ్డి డైలీ మార్కెట్‌లో నిరసన తెలుపుతున్న మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి

కామారెడ్డి టౌన్: కూరగాయల అధిక ధరలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డైలీ మార్కెట్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సుమాప్రియా, ఫరిదా, నాగరాణి, రమా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఇన్‌చార్జి ఎంపీపీ నరేష్

కామారెడ్డి రూరల్: నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తేనే హరితహారం లక్ష్యం నెరవేరుతుందని ఇన్‌చార్జి ఎంపీపీ ఉరుదొండ నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని శాబ్దిపూర్, శాబ్దిపూర్ తండా, గూడెం గ్రామాల్లో మొక్కలు నాటారు. 9వ విడత హరితహారంలో భాగంగా మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో 1.40 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. అంతకు ముందు ఇన్‌చార్జి ఎంపీపీని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు బానోత్ వినోద, పస్తం యాదమ్మ, దంతెపల్లి స్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో మలహరి, గ్రామ కార్యదర్శులు క్రిష్ణాజ, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త



మాట్లాడుతున్న పిట్లం ఎంపీవో బ్రహ్మం

పిట్లం: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారి బ్రహ్మం పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేయించాలని, తాగునీటిని క్లోరినేషన్ చేయాల ని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగిలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీవో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.
బాన్సువాడ రూరల్: వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అందుకు ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులకు ఎంపీపీ నీరజ సూచించారు. బుధవారం ఆమె సూపరింటెండెంట్ ముజీబుద్దీన్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలని సూచించారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

తాడ్వాయి: వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎల్లారెడ్డి నియోజక వర్గ ఇంచార్జి బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. తాడ్వాయిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారిని గుర్తించి బీజేపీ సముచిత స్థానం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారా వు, మురళి, రవిందర్‌రావు, వెంకట్‌రావు, దత్తురావు, హోటల్ శ్రీను, నర్సారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిలో టమాటా రూ.160



రామారెడ్డి మార్కెట్‌లో టమాటా విక్రయాలు

రామారెడ్డి: వినియోగదారులను టమాట ధర భయపెట్టిస్తోంది. రామారెడ్డి బుధవారం మార్కెట్‌లో కిలో టమాట ధర రూ.160 పలికింది. ఈ స్థాయిలో ధర గతంలో ఎప్పుడూ చూడలేదని స్థానికులు చర్చించుకున్నారు. చాలామంది కొనుగోలుదారులు మార్కెట్లో టమాట వైపు చూడకుండా ఇతర కూరగాయల కొన్నారు.

సమాచారం..

నేటి నుంచి జీపీ కార్మికుల సమ్మె



ఎల్లారెడ్డిరూరల్/భిక్కనూరు: సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు గురు వారం నుంచి సమ్మెలోక వెళ్తున్నట్లు జీపీ కార్మికుల సంఘం జిల్లా జేఏసీ చైర్మన్ వెంకట్‌గౌడ్ అన్నారు. అనంతరం సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. భిక్కనూరులో డీఎల్‌పీవో సాయిబాబా, ఎంపీడీవో అనంతరావు, ఎంపీవో ప్రవీణ్ కుమార్‌కు కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు.

నేడు పెంపుడు కుక్కలకు రేబిస్ టీకా

కామారెడ్డి రూరల్/కామారెడ్డి అర్బన్ /ఎల్లారెడ్డి రూరల్: ప్రపంచ జూనోసెస్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి పశువైద్యశాలల్లో పెంపుడు జాతి కుక్కలకు రేబిస్ టీకా ఉచితంగా వేయనున్నట్లు సంవర్ధక శాఖ జిల్లా అధికారి సింహరావు, కామారెడ్డి పశువైద్యాధికారి రవి కిరణ్ తెలిపారు.

మూడు రోజులు సదరం క్యాంపు

సదాశివనగర్: కామారెడ్డి ఏరియా ఆస్పత్రిలో ఈ నెల 12, 13, 26వ తేదీల్లో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మి తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు.

9న మెహెర్‌బాబా అఖండ వార్షికోత్సవాలు

కామారెడ్డి అర్బన్: ఈ నెల 9, 10 తేదీల్లో అవతార్ మెహెర్‌బాబా 98వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

వసతుల్లేని పాఠశాలల అనుమతులు రద్దు చేయాలి



ఎల్లారెడ్డి: పభుత్వ నిబంధనల మేరకు వసతులు లేని ప్రైవేటు పాఠశాల ల అనుమతులను రద్దు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు వినోద్ బుధవారం ఎంఈవో వెంకటేశంకు వినతిపత్రం అందించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఆట స్థలం లేదని, అగ్నిమాపక శాఖ అనుమతులు లేకుండానే పాఠశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వైస్ ఎంపీపీ చేసిన ఆరోపణలు నిరాధారం



మాట్లాడుతున్న ఎంపీపీ మాధవి

ఎల్లారెడ్డి: వైస్ ఎంపీపీ నర్సింలు తన భర్తపై చేసిన ఆరోపణలు నిరాధారమని ఎంపీపీ మాధవి అన్నారు. జెడ్పీటీసీ ఉషాగౌడ్‌తో కలిసి ఆమె బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన భర్తపై అసత్య ప్రచారం చేయడమే కాకుండా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించడం తగదన్నారు. నిధులను డ్రా చేసే అధికారం తమకు లేదనే విషయాన్ని గుర్తించాలన్నారు. నర్సింలు 2006లో జంగమాయిపల్లి సర్పంచ్ ఉన్నప్పుడు పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడంతో ఆయన్ను రెండేళ్ల పాటు పదవి నుంచి తొలగించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.

మద్నూర్‌లో భారీ వర్షం



మద్నూర్: మండలంలోని మేనూర్, సోనాల, తడిహిప్పర్గా, మద్నూర్ గ్రామాల్లో బుధవారం సాయంత్రం రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 149.8 మి.మీ వర్షపాతం నమోదైందని తహసీల్దార్ అనిల్ తెలిపారు.

ఆక్రమణల తొలగింపు



కామారెడ్డి టౌన్: పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న మున్సిపల్ ఓపెన్ స్థలాన్ని కొంత మంది కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది బుధవారం ఆక్రమణలను తొలగించారు. మున్సిపల్ స్థలాలను కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటారని మున్సిపల్ కమిషనర్ దేవేందర్ హెచ్చరించారు.

పొలాల్లోకి మురికినీరు రాకుండా చర్యలు

బాన్సువాడ : పంట పొలాల్లోకి మురికి నీరు రాకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాత బాన్సువాడ వాగువద్ద మురికినీరు పంట పొలాల్లోకి వెళ్లే ప్రాంతాన్ని పరిశీలించారు. నిధులు మంజురు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, రైతులు బీరప్ప, నర్సగొండ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సంక్షిప్తం

శ్రీసిద్ధరామేశ్వరాలయం హుండీ లెక్కింపు



భిక్కనూరు: భిక్కనూరు శ్రీసిద్ధరామేశ్వరాలయ హుండీని దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సుప్రియ ఆధ్వర్యంలో లెక్కించారు. ఐదు నెలల హుండీ ఆదాయం రూ.6.34 లక్షలు వచ్చినట్లు తెలిపారు. ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మ న్ అందే మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు బస్వ య్య, బాల్‌కిషన్, చంద్రం, సిద్దారెడ్డి, ఈవోలు శ్రీధర్, ప్రభురాంచంద్రం, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాములు పాల్గొన్నారు.

భోజనం తయారీలో నాణ్యత పాటించాలి

బాన్సువాడ రూరల్: కోనాపూర్ జెడ్పీ హైస్కూల్‌ను బుధవారం ఎస్ఎంసీ చైర్మన్ ఈశ్వర్‌గౌడ్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సరస్వతి అనుగ్రహం పొందాలి

కామారెడ్డి రూరల్: సరస్వతి దేవి అనుగ్రహం లేనిదే ఎంత విద్యావేత్త అయిన ఉన్నత స్థాయికి ఎదగలేరని శ్రీ రామకోటి జప లిఖిత ప్రచారకుడు క్రిష్ణానంద స్వామి పేర్కొన్నారు. బుధవారం లింగాపూర్ ఎస్వీఆర్ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సరస్వతి మంత్రోపదేశం చేశారు.

పంచాయతీ నిధులతో పాఠశాలకు నీటి వసతి

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్య తీర్చేందుకు వార్డు సభ్యుడు మొసర్ల శ్రీకాంత్ స్పందించి పంచాయితీ నిధులతో నీటి కుళాయిని ఏర్పాటు చేయించారు.

బ్రహ్మ గర్జనను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డిరూరల్: హైదరాబాద్‌లో 9న నిర్వహించనున్న బ్రహ్మ గర్జన సదస్సును విజయవంతం చేయాలనికోరుతూ బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీధర్, రాజేశ్వర శర్మ బ్రహ్మ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన ఉండాలి

నిజాంసాగర్: విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలని ఎంఈవో దేవిసింగ్ టీచర్లకు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. టీఎల్ఎం పద్ధతిలో బోధించాలన్నారు. విద్యా ర్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్ అందజేయాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం రాఘవేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పంచాయతీ భవనానికి స్థలం ఇవ్వాలి

రాజంపేట: మండలంలోని శేర్‌శంకర్ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు దాతలు ముందుకొస్తే నిధులు మంజూరు చేస్తామని ఎంపీడీవో బాలకిషన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన శేర్‌శంకర్ తండాలో ఎంపీవో రఘురాంతో కలిసి స్థానికులతో సమావేశం నిర్వహించారు.

బాధ్యతలు స్వీకరించిన సబ్ రిజిస్ట్రార్

దోమకొండ: దోమకొండ సబ్ రిజిస్ట్రార్‌గా జబ్బార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్‌లో పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. దోమకొండలో పని చేస్తున్న సతీష్‌కుమార్ నిజామాబాద్‌కు బదిలీ అయ్యారు.